
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 52 | సోమవారం 13 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# బ్రిటీష్ కాలం నాటి చట్టాల తొలగింపు





- 800కు పైగా ఉన్న నిబంధనలను 100లోపు తీసుకురావాలని నిర్ణయం
- రాష్ట్రంలో అమలు చేస్తున్న డి--రెగ్యులేషన్ విధానాలపై సమీక్ష
- శరవేగంగా అనుమతులు... మరింత సరళంగా నిబంధనలు
- కేంద్ర బృందంతో సమావేశంలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 13):**

రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు విషయంలో ఎలాంటి జాప్యం జరగ్గకుండా ఇప్పటికే అమలు చేస్తున్న విధానాలను మరింత సరళతరం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అనవసరపు చట్టాలను, నిబంధనలను తొలగించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డి--రెగ్యులేషన్ ఫేజ్--2 కార్యక్రమంపై ముఖ్యమంత్రితో చర్చించేందుకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతత్వంలోని ప్రతినిధి బందం సోమవారం రాష్ట్ర సచివాలయానికి వచ్చింది. ఈ బందంతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం పెంచడం... అనుమతుల సులభతరం చేయడం... అనవసరపు నిబంధనల సడలింపుపై చర్చించారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సీఎం చంద్రబాబుకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలకు అనుమతుల్లో జాప్యం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను... రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు, కేంద్రం సూచించిన మార్పులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తతంగా చర్చ జరిగింది. ఫేజ్--1 ఎంత వరకు అమలు చేశారని... - మిగతా2లో

## మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు

- రాజకీయ లబ్ది కోసమే మోదీ సర్కార్ అలా చేస్తోంది
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో కీలక బిల్లులను సభ ముందుకు తీసుకురానున్న కేంద్రం
- మహిళా రిజర్వేషన్ చట్టానికి తాము వ్యతిరేకం కాదన్న ఖర్గే
- నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదన అత్యంత ప్రమాదకరమైనదిగా అభివర్ణించిన సోనియా గాంధీ



## ఆర్డీటీకి పాలిటెక్నిక్ విద్యార్థుల భారీ విరాళం

**రాప్తాడు అంకుశం న్యూస్ ఏప్రిల్ 13**



ఆర్డీటీ సంస్థ చేస్తున్న సామాజిక సేవలు మరువలేనివని అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి కొనియాడారు. సోమవారం ఆయన కళాశాల బృందంతో కలిసి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ లభించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 'ఇండియా ఫర్ ఇండియా' కార్యక్రమం కోసం విద్యార్థులు సేకరించిన రూ. 1,20,000లతో పాటు, ప్రిన్సిపాల్ దంపతులు తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన రూ. 10,000, మెకానికల్ హెచ్‌ఓడీ యుగంధర్ అందించిన రూ. 5,116.. మొత్తం రూ. 1,35,116 విరాళాన్ని మాంచో ఫెర్రర్‌కు అందజేశారు. ప్రతి ఏటా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో రాధికా మేడమ్, హెచ్‌ఓడీలు చంద్రశేఖర్, యుగంధర్, ఆర్డీటీ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, నాగప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.

## ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం

# అమరావతి



- 'అమరావతి'కి అండగా నిలిచారు..
- ఏపీ రాజధాని చట్టబద్ధతకు ఆమోద ముద్ర వేశారు
- ఐదుకోట్ల ఆంధ్రుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేష్
- అమరావతి చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న రాష్ట్రపతి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్ట బద్ధత కల్పిస్తూ పార్లమెంటు చేసిన చట్టానికి ఆమోద ముద్ర వేసినందుకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్–మా రాజధాని అమరావతి అని ఆంధ్రజాతి సగర్వంగా తల ఎత్తి చాటేలా చారిత్రక అమరావతి రాజధాని చట్టంపై సంతకం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు రాష్ట్రపతి భవన్‌లో సోమవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. విభజనతో కోలుకోని విధంగా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని, రాజధాని లేని రాష్ట్రంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని గుర్తించి.. ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా అమరావతిని రాజధానిగా నిర్ణయిస్తూ చట్టం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగారికి ఆంధ్రజాతి - మిగతా3లో




## కాల్పుల విరమణ వేళ హర్మూజ్ దాటిన తొలి భారతీయ నౌక

- రేపటికల్లా ఎల్‌పీజీతో భారత్‌కు 'జగ్ విక్రమ్'
- 24 మంది సిబ్బందితో కూడిన జగ్ విక్రమ్ నౌక ఏప్రిల్ 11నే హర్మూజ్ జలసంధిని దాటిందని వెల్లడి
- ప్రస్తుతానికి గల్ఫ్‌లో 15 భారత నౌకలు
- వాటిని వీలైనంత త్వరగా హర్మూజ్ దాటిస్తాం: కేంద్రం

## కొత్తగా మరో 62 అన్న క్యాంటీన్లు




- రాష్ట్రంలో 269కి పెరగనున్న క్యాంటీన్ల సంఖ్య
- 5న ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్న సీఎం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

కార్మికులు, కూలీలు, గ్రామీణులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న సంకల్పంతో 207 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం... తాజాగా మరికొన్ని అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకొస్తోంది. రూ. 5లకే - మిగతా3లో

# ప్రజల భద్రత, పర్యావరణంపై జాగ్రత్తల విషయంలో రాజీ పడొద్దు

-మొదటిపేజీ తరువాయి

పెంచడం అనుమతుల సులభతరం చేయడం అనవసరపు నిబంధనల సడలింపుపై చర్చించారు. కేంద్ర ప్రతిపాదనలను సీఎంకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ వివరించారు. రాష్ట్ర విధానాలను, ప్రణాళికలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

డి-రెగ్యులేషన్ ఫేజ్-1లో మొత్తం 7 శాఖల్లో 23 ప్రాధాన్యత అంశాలను పూర్తి చేశామన్నారు. ఇక ఫేజ్-2లో 28 ప్రాధాన్య అంశాలు నిర్దేశించుకున్నట్టు చెప్పారు. మొత్తం 47 సిఫార్సుల్లో ఇప్పటివరకు 18 అమలు కాగా, మే 31 నాటికి పూర్తి లక్ష్యం చేరుకుంటామన్నారు. పరిశ్రమలకు అనుమతుల ప్రక్రియలో ఉన్న క్లిష్టతను తగ్గించి, వేగం పెంచాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలు తొలగింపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.



### వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలి

అనవసర వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, డబుల్ లైసెన్సింగ్ వంటి వాటిని పూర్తిగా తొలగించాలని సీఎం సూచించారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యాపారాలకు జీవితకాల చెల్లుబాటు ఉండేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ఫైర్ సేఫ్టీ అంశంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్రానికి అనుకూలమైన, సరళమైన నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సమయం కనీసం 40 శాతం వరకు తగ్గేలా కార్యాచరణను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.

పరిశ్రమలు, వ్యాపారాల కోసం ప్రస్తుతం 82 రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉందని ఆ సంఖ్యను 57కు తగ్గించాలని సూచించారు. బిల్డింగ్ ప్లాన్ ఆమోదాలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు వంటి కీలక అనుమతులు 30 వరకు ఉన్న ప్రక్రియలను 18కు తగ్గించేలా చూడాలన్నారు. పారిశ్రామిక పార్కులు, క్లస్టర్లలో భూమి వినియోగాన్ని మరింత సులభతరం చేసి, పెట్టుబడిదారులకు వేగంగా భూమి కేటాయించే విధానాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా అన్ని అనుమతులను ఇవ్వాలనే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు.

ఫైర్ సేఫ్టీ, పర్యావరణం, విద్యుత్, పర్యాటకం, విద్య, ఆరోగ్య రంగాల్లో అనుమతుల సరళీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యుత్ కనెక్షన్లను త్వరగా అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు. నిర్దిష్ట కాలానికి తనిఖీలు తగ్గించడం వంటి సంస్కరణలతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించే దిశగా పని చేయాలని సూచించారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకూ అన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకువస్తే దరఖాస్తుదారులకు చాలా వరకు పని భారం తగ్గుతుందన్నారు.

### డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను అమలు చేస్తున్నారా

డి-రెగ్యులేషన్ విషయంలో కేంద్రం ప్రతిపాదించిన అంశాల కన్నా మెరుగ్గా ఏపీ పని చేస్తోందని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ సీఎం చంద్రబాబుతో అన్నారు. నిర్దిష్ట గడువులోగా ఏపీ ఫేజ్-2ను అమలు చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని చెప్పారు. పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మారామని సీఎం వెల్లడించారు. అటవీ చట్టాలను వీలైనంత సరళీకరించాలంటూ కేంద్ర బృందానికి సూచించారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను అమలు చేస్తున్నారా అని ముఖ్యమంత్రి స్టీల్ సెక్రటరీని అడిగారు. జూన్ నెల నుంచి ఆ పని మీద ఉంటామని పౌండ్రిక్ తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ, ఏఐ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను ఇప్పటికే తాము వినియోగిస్తున్నామని పౌండ్రిక్‌కు సీఎం వివరించారు.

# అమరావతిలో మరో కీలక ఘట్టం

ప్రపంచ క్వాంటం డే పురస్కరించుకుని దేశ చరిత్రలో ఓ కీలక ఘట్టానికి ఆంధ్రప్రదేశ్ వేదిక కానుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా రేపు(ఏప్రిల్ 14)వ తేదీన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, మేధా టవర్స్?లో రెండు వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్?ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అమరావతి కేంద్రంగా ఆవిష్కృతం అవుతున్న క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీతో టెక్ శకంలో నూతన అధ్యాయానికి నాంది పడనుంది. విజన్ నుంచి క్యూబిట్స్ వరకు ఆంధ్రప్రదేశ్ భారత్ క్వాంటమ్ భవిష్యత్తును నిర్మిస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ క్వాంటమ్ దినోత్సవం సందర్భంగా రేపు (ఏప్రిల్ 14)న ముఖ్యమంత్రి చంద్రబాబు ా=వీ యూనివర్సిటీలో దేశంలోనే తొలి స్వదేశీ, ఓపెన్ యాక్సెస్ క్వాంటమ్ కంప్యూటర్లు -- చూఘొథీఝఖ్‌ఱ 1ూ ఢ 1ు --ను ప్రారంభించనున్నారని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దీంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచ స్థాయి కేంద్రంగా అవతరించబోతోందని తెలిపారు. భవిష్యత్తు ఇక్కడే ఉందన్నారు. అమరావతిలో భారత్‌లో నిర్మితమై, భారతదేశానికి అందుబాటులో, ప్రపంచానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. క్వాంటమ్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వీడియోను లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

క్వాంటం హార్డ్ వేర్ తయారీలో కీలకం

మంగళవారం గన్నవరంలోని మేధా టవర్స్?తో పాటు రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు అవుతున్న 1ఎస్, 1 క్యూ పేరిట రెండు వేర్వేరు క్వాంటం టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది. దేశీయంగా తయారైన ఈ క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీతో క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్?ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యం అమరావతి క్వాంటం వ్యాలీకి రానుంది.

మేధాటవర్స్‌లో క్యూబిటెక్ సంస్థ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్న ఈ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ టెస్ట్ బెడ్‌లు క్వాంటం హార్డ్ వేర్ తయారీలో కీలకం కానున్నాయి. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే ఈ మినీ క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్?లు క్వాంటం ఉపకరణాలను పరీక్షించేలా తోడ్పాటు అందించనున్నాయి. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాలు తయారు చేసే కంపెనీలతో పాటు పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఉపయోగపడేలా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఓపెన్ యాక్సెస్ రిఫరెన్సు ఫెసిలిటీని ఏర్పాటు చేశారు.

దేశంలోనే తొలిసారిగా




అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఈ రెండు క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీల్లోనూ పూర్తిగా స్వదేశంలో తయారైన ఉపకరణాలనే ఉపయోగించారు. మేధాటవర్స్?లో క్యూబిటెక్ సంస్థ 1 క్యూ పేరిట క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్?ను ఏర్పాటు చేసింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1 ఎస్ పేరిట సూపర్ కండక్టింగ్ టెక్నాలజీతో క్వాంటం టెస్ట్ బెడ్ ను నిర్మించారు. ఈ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఏర్పాటులో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారం అందించాయి. దేశంలోనే తొలిసారిగా ఏర్పాటైన ఈ టెస్ట్ బెడ్?ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్ ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరు కానున్నారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్ గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

### తయారీ రంగంలో ముందడుగు

అమరావతిలో అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటుతో పాటు, రాబోయే రోజుల్లో పూర్తిస్థాయి క్వాంటమ్ కంప్యూటర్లను, విడిభాగాల్ని అక్కడే తయారుచేసి ఎగుమతి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. గత ఏడాది సెప్టెంబరు 9న హార్డ్‌వేర్ విడిభాగాల తయారీదారులతో ముఖ్యమంత్రి జరిపిన సమావేశంలో క్వాంటమ్ విడిభాగాల టెస్టింగ్, వ్యాలిడేషన్, బెంచ్‌మార్కింగ్, సర్టిఫికేషన్ కోసం రిఫరెన్స్ సదుపాయాలు కావాలని వారు కోరారు. అమరావతిలో రిఫరెన్స్ ఫెసిలిటీస్‌ను కల్పించాలన్న నిర్ణయం అప్పుడే జరిగింది. ఈ సదుపాయాలు రావడంతో అమరావతిలోనే క్వాంటమ్ పరికరాలు తయారుచేసేందుకు దేశంలోని పలు సంస్థలు ముందుకొచ్చే అవకాశం ఉంది. మన దేశంలో ప్రస్తుతం కొన్ని సంస్థలు క్వాంటమ్ విడిభాగాలు తయారుచేస్తున్నా, ప్రాసెసర్ల వంటివాటిని టెస్టింగ్ కోసం విదేశాలకు పంపాల్సి వస్తోంది. అమరావతి రిఫరెన్స్ ఫెసిలిటీస్‌తో క్వాంటమ్ హార్డ్‌వేర్ తయారీ రంగంలో భారత్ పెద్ద ముందడుగు వేయనుంది.

### క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకే కాకుండా

అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ కోసం తయారు చేసిన క్రయోజెనిక్స్, ప్రిసిషన్, ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్, క్వాంటమ్ గ్రేడ్ ఫ్యాబ్రికేషన్ పరికరాలు, సదుపాయాలు కేవలం క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకే కాకుండా, రక్షణ, ఆరోగ్య, సెమీకండక్టర్ తయారీ వంటి రంగాలకూ ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. క్రయోజెనిక్ సిస్టమ్స్‌ను ఎంఆర్ఐ మెషీన్లు, స్పేస్ అప్లికేషన్లలో వినియోగిస్తారు. ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్ డిఫెన్స్ సెన్సింగ్, రాడార్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌కు ఉపయోగపడుతుంది. క్వాంటమ్‌గ్రేడ్ ఫ్యాబ్రికేషన్ సదుపాయాలను సెమీకండక్టర్ల తయారీ, డీప్‌టెక్ ఇండస్ట్రియల్ అప్లికేషన్లలో వినియోగిస్తారు.

# కేబినెట్‌లో లీక్ వీరులు...

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే ఒక అంశం హాట్ టాపిక్‌గా మారింది. అదే 'కేబినెట్ అజెండా లీక్'. ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడక ముందే బయటకు పొక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ అంశంపై మంత్రులకు ఆయన క్లాస్ పీకడమే కాకుండా, సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సాధారణంగా కేబినెట్ సమావేశం అంటే అత్యంత గోప్యంగా జరిగే ప్రక్రియ. అందులో చర్చించే అంశాలు, తీసుకోబోయే నిర్ణయాలు సమావేశం ముగిసిన తర్వాత మీడియాకు వెల్లడిస్తారు. కానీ, గత కొంతకాలంగా ఏపీలో కేబినెట్ భేటీ కంటే ముందే అజెండాలోని అంశాలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. దీనిపై చంద్రబాబు గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వంలోని అత్యున్నత నిర్ణాయక మండలి నిర్ణయాలు ఇలా వీధికెక్కడం ఏంటని సీఎం మంత్రులను సూటిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కీలక సమాచారం బయటకు వెళ్లడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, కొన్ని నిర్ణయాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు గత చరిత్రను గుర్తు చేస్తూ మంత్రులను హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ తీసుకున్న సంచలన నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో కేబినెట్ అజెండా లీక్ అయినప్పుడు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడని ఎన్టీఆర్ ఏకంగా తన పూర్తి మంత్రిమండలిని రద్దు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఇకపై అజెండా లీక్ అయితే దానికి సంబంధిత శాఖా మంత్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. ప్రభుత్వ సమాచారం లీక్ అవ్వడం వెనుక రెండు ప్రధాన కోణాలు కనిపిస్తున్నాయి. తాము చేస్తున్న పనులు లేదా తీసుకోబోయే నిర్ణయాలను ముందే లీక్ చేయడం ద్వారా క్రెడిట్ కొట్టేయాలని కొందరు మంత్రులు లేదా వారి అనుచరులు ప్రయత్నిస్తున్నారా? అనే అనుమానం ఉంది. మంత్రుల కార్యాలయాల్లోని పీఎస్ లు లేదా ఇతర సిబ్బంది ద్వారా మీడియాకు సమాచారం చేరుతోందా? అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. భూముల కేటాయింపు లేదా కొత్త పథకాలకు సంబంధించిన నిర్ణయాలు ముందే లీక్ అయితే మార్కెట్ శక్తులు వాటిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కేబినెట్ గోప్యతను కాపాడలేకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న పట్టు సడలుతుందనే భావన ఏర్పడుతుంది. చంద్రబాబు కేవలం హెచ్చరికతోనే ఆగిపోకుండా, నిఘా పెంచాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. "గతంలో లీకులు జరిగాయి.. ఇకపై అవి పునరావృతం కాకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఉదంతాన్ని గుర్తు చేయడం ద్వారా, తాను కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోననే సంకేతాన్ని తన కేబినెట్ సహచరులకు పంపారు.

## ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అమరావతి

-మొదటిపేజీ తరువాయి

తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతి చరిత్ర--సంస్కతి--రాజధానిలో పూర్తయిన నిర్మాణాలు, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్ ప్రకారం మొత్తం నిర్మాణాలు పూర్తయితే అమరావతి రాజధాని ఎలా ఉంటుందో సూచించే ఊహాచిత్రాలు, పర్యావరణహిత నిర్మాణ విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని ఎంపీలతో కలిసి లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతి కి శంకుస్థాపన చేసింది ప్రధాని నరేంద్ర మోదీ, 2024 లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమరావతి పనులు పునః ప్రారంభించింది ప్రధాని నరేంద్ర మోదీ అని రాష్ట్రపతికి వివరించారు. రాజధాని ఏర్పాటు కోసం చంద్రబాబు గారి పిలుపుతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాల భూములు రైతులు త్యాగం చేశారని, గత పాలనలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు పెట్టినా, శాంతియుతంగా రాజధాని కోసం ఉద్యమించారని రాష్ట్రపతికి లోకేష్ వివరించారు. కోట్లాది ప్రజల కోరిక అయిన అమరావతి చట్టం తన హయాంలో రూపొందడం సంతోషంగా ఉందని, రైతులు రాష్ట్రంపై ప్రేమతో రాజధాని నిర్మాణం కోసం తమ భూమిని ఇచ్చారని రాష్ట్రపతి రైతుల త్యాగాలను కొనియాడారు. పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని ఆయన దూరదష్టితో రాష్ట్రాన్ని, రాజధాని అద్భుతంగా అభివద్ధి చేస్తారని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి పథంలో పయనించాలని, రాజధాని పనులు నిర్విఘ్నంగా కొనసాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.

## కొత్తగా మరో 62 అన్న క్యాంటీన్లు

-మొదటిపేజీ తరువాయి

పేదలకు కడుపునిండా నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తామని చెప్పిన సర్కార్... ఆ హామీని ఆచరణలో పెడుతోంది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయగా 3 క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా 62 క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. రెండవ విడత అన్నక్యాంటీన్లను ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో ప్రారంభిస్తారు. ఈనెల 15వ తేదీన ప్రారంభించబోయే 62 క్యాంటీన్లతో ఈ సంఖ్య 269 కు పెరుగనుంది. రుచి, శుచితో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని పేదలకు ప్రభుత్వం అందిస్తోంది. క్యాంటీన్ల పున:ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా పేదలు 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఒక్కో అన్న క్యాంటీన్‌లో సగటున రోజుకు 1,013 మంది చేసే భోజనాలకు రూ.26,250 ఖర్చు అవుతోంది. 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. ఇందుకు రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతుండగా... సబ్సిడీ కోసం ప్రభుత్వం ఇప్పటి వరకూ రూ.243 కోట్లు వెచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసే గ్రామీణ అన్న కాంటీన్ల సబ్సీడీకి ఏడాదికి రూ.58 కోట్లు వ్యయం అవ్వనుంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు. .**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో పర్యటిస్తారు. మధ్యాహ్నం 12.40 గంటలకు ఉండవల్లి నుంచి బయలుదేరి ఒంటిగంటకు ధరణికోటకు చేరుకుంటారు. 01.30 గంటలకు అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తారు. కార్యక్రమాన్ని ముగించుకుని 2.45 గంటలకు ఉండవల్లికి చేరుకుంటారు.

## రాజ్యసభ రేసు

## భారీగా పెరుగుతున్న ఆశావహులు

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

## 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 13 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, పద్మావతి, అఖిల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 587 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక



దృష్టి పెట్టి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ ఉంచకుండా గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అర్జీల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా




వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, హౌసింగ్ పిడి శైలజ, ఐసీడీఎస్ పిడి శ్రీదేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కెయూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**- ఎస్కే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి,మాజీ చైర్మన్ సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 13:** ఎస్కే యూనివర్సిటీ:: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈరోజు విశ్వవిద్యాలయంలో ఆడిటోరియం లోని సెమినార్ వాళ్ల దగ్గర విద్యార్థులతో నా టీచింగ్ మరియు అకాడమిక్ కన్సల్టెన్సీ వారితో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా ఎస్కే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మాజీ చైర్మన్ సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.. యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు రామకృష్ణ దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు యూనివర్సిటీలో పాతబడిన డిపార్ట్మెంట్స్ ఎలివేషన్ చేయాలి విద్యార్థులకు సరిపడా బాత్రూమ్ సీట్ టాయిలెట్స్ మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని కోరారు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహించాలని తెలిపారు. యూనివర్సిటీలోని ఎగ్జాంపుల్ ఫీజు సంవత్సరానికి 10 శాతం పెంచుతున్నారని పేర్కొన్నారు. కామన్ మెస్ హాల్లో విద్యార్థులే ప్లేట్లు గ్లాసులు తీసుకెళ్లడం సరికాదని దానిని తొలగించి పాత పద్ధతుల్లో కొనసాగించాలని తెలిపారు. సెంట్రల్ లైబ్రరీలో ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిగ్రీ పీజీ కాన్ఫిగరేషన్ నోటిఫికేషన్ ఇవ్వాలి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ యూనివర్సిటీలో తిరిగి పునరావృతం చేయాలి



యూనివర్సిటీలో ఉండే హెల్త్ సెంటర్ డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉండాలి. ప్రతి డిపార్ట్మెంట్లో ప్రతి సబ్జెక్టుకు టీచర్ ను రిక్రూట్మెంట్ చేయాలి. హెల్త్ సెంటర్లో ప్రతి అనారోగ్య కారణానికి సరైన మెడిసిన్ ఏర్పాటు చేయాలి. యూనివర్సిటీలో ఉన్న జన్మభూమి క్యాంటీ టెండర్ లో వేసే ధరలు ఒకటి అమలు చేసే ధరలు మరొకటి వాటిని నియంత్రించాలని పేర్కొన్నారు. యూనివర్సిటీలో సెమిస్టర్ విద్యార్థులు పరీక్షలు రాసిన వాటి రిజల్ట్ వచ్చిన తరువాత రివాల్యుయేషన్ రిజల్ట్ రాకని మరి సప్లిమెంటరీ ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. వసతి దీవెన బకాయిలు పెంచాలని కోరారు. స్టడీ హాల్స్ లో కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు... అక్కడమిక్ కన్సల్టెన్సీలు కష్టపడి పీహెచ్డీలు పూర్తి చేసి డాక్టరేట్లు పొందిన వారికి సరైన జీతాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.. యూనివర్సిటీలో నాన్ టీచింగ్ అక్కడ మీకు కన్సల్టెన్సీలో నెలకొన్న పరిష్కరించాలని



తెలిపారు... విద్యార్థులు మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులు మరియు అకాడమిక్ కన్సల్టెన్సీలు సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ గారి దృష్టికి తీసుకువచ్చినటువంటి సమస్యలను త్వరలో విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తాను చదివిన విశ్వవిద్యాలయంలో సమస్యలు పరిష్కారం కోసం కచ్చితంగా ప్రయత్నం చేసి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాజీ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కల్లప్ప అంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు హనుమంతు రాయుడు ఆంజనేయులు ఉమామహేష్ రాహుల్ నాయకులు శాంతిరాజు పవన్ వైయస్సార్సీపీ నాయకులు హేమంత్ కుమార్ జయరాజ్ నాయకులు నరేంద్ర నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించాలి

**- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**



**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 13 :** అనంతపురం జిల్లాలోఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను, బ్రోచర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. "సురక్షిత పాఠశాలలు, సురక్షితమైన ఆసుపత్రులు మరియు అగ్నిమాపక భద్రతపై స్పృహ ఉన్న సమాజం మండలంలో నివారించడానికి కలిసి పనిచేస్తాయి" అనే థీమ్ తో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోంది.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. గృహాలు, వంటింట్లో జాగ్రత్తలు, స్కూల్, హాస్టల్స్ షాపింగ్ మాల్స్ లో జాగ్రత్తలు, గోదాములు, గిడ్డంగులు, తాత్కాలిక నిర్మాణములు, గ్రామీణ ప్రాంతాల్లో, కర్మగారాలలో అగ్ని ప్రమాదాల సమయంలో పౌరుల / సంబంధీకులు పాత్ర, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్ లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, పద్మావతి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, జిల్లా ఫైర్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటి సేవలు జిల్లాకు గొప్పవరం

**- డాక్టర్ నల్లాని రాజేశ్వరి**

**అంకుశం న్యూస్ అనంతపురము, ఏప్రిల్ 13 :**కరువు ప్రాంతంలో ఐదు దశాబ్దాలుగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) అందిస్తున్న సేవలు అనంతపురము జిల్లాకు గొప్ప వరమని ప్రముఖ సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు. ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం ఆర్డీటి డైరెక్టర్లు మాంచో ఫెర్రర్, విశా ఫెర్రర్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా సత్కరించారు. సంస్థకు విదేశీ నిధుల నియంత్రణ చట్టం (ఎఫ్.సి.ఆర్.ఏ) అనుమతులను పునరుద్ధరించడం పట్ల డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా ప్రజల తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 1969లో ఆర్డీటిని స్థాపించి గ్రామీణ వర్గాల సాధికారత, నిరుపేదలకు సేవ కోసం నిరంతర కృషి సాగించారని చెప్పారు. అన్నే ఫెర్రర్, మాంచో, విశా ఫెర్రర్ నిబద్ధతతో విద్య, వైద్యం, బాలల సంక్షేమం, మహిళా సాధికారత, వికలాంగుల పునరావాసం, పర్యావరణ పరిరక్షణ, క్రీడారంగాల్లో చెరగని ముద్ర వేశారని



వివరించారు. బత్తలపల్లి ఆసుపత్రి, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, పర్సనల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ చాలా కీలకమన్నారు. ఆర్డీటికి విదేశీ నిధుల వినియోగానికి (ఎఫ్.సి.ఆర్.ఏ) అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి డాక్టర్ నల్లాని రాజేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యంత వెనుకబడిన గ్రామాలలో, పేద ప్రజలకు వైద్యం, విద్య, ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ ఎనలేని సేవలు అందిస్తోందన్నారు.

## గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల ఉత్సవం ప్రారంభం

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 13:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల (శ్రీ రామానుజాచార్యులు) ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 21న భోగి తేరు, ఏప్రిల్ 22న సాత్తుమొర, ఏప్రిల్ 23న గంధపొడి ఉత్సవం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం భాష్యకార్ల వారికి బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో, సాయంత్రం పెద్ద వీధి ఉత్సవం వైభవంగా చేపడుతారు.



అదేవిధంగా ప్రతిరోజు దివ్యప్రబంధ సేవాకాలం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలో పరిష్కారం చూపండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**ప్రజల నుండీ 169 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఏప్రిల్ 13** :అనంతపురం జిల్లాలోని పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా ప్రజల నుంచి వచ్చే సమస్యలు చట్ట పరిధిలో వెంటనే పరిష్కరించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని





అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ జగదీష్ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజల నుండీ ఎస్పీ గారు 169 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఇస్కాన్ వారి సౌజన్యంతో పిటీషనర్లు, వారి వెంట వచ్చిన సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు. ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## 14మందికి రూ.5.19లక్షల విలువైన చెక్కులను అందజేసిన శ్రీరామ్‌లి

**- 22నెలల్లో 359మందికి రూ.2.34కోట్ల సాయం అందించామన్న శ్రీరామ్**

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 13:** ఎన్టీఆర్ వైద్య సేవలను మెరుగ్గా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి





పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ధర్మవరం పట్టణం, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం రూరల్ మండలాలకు చెందిన 14మందికి రూ.5.19లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు సాయం అందుతోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది.. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఈ 22నెలల కాలంలోనే ధర్మవరం నియోజకవర్గంలో తన ద్వారా 359మందికి రూ.2.34కోట్ల రూపాయల మేర సాయం అందించామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని.. ఆ సేవలకు ఎక్కడా ఆటంకం ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## ద్రౌపది ముర్ముకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఏపీ ఎంపీలు

**- సానా సతీష్ బాబు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**


**అంకుశం న్యూస్ కర్నూల్ ఏప్రిల్ 13:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో న్యూ ఢిల్లీలో సోమవారం రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఉమ్మడి రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్



బైరెడ్డి శబరి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుఅన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని రాష్ట్రపతికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వివరించారనీ. మంత్రి నారా లోకేష్ వెంట నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సానా సతీష్ బాబు అంబికా లక్ష్మీనారాయణ పార్థసారథి బాల సౌరి తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ఎంపీలు ఉన్నారు.

## మెళ్ళూరు లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 13:** ZPHS మెళ్ళూరు గ్రామంలో Dr.B.R.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు GHM శ్రీమతి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది అంబేద్కర్ జననం ఏప్రిల్ 14 న ఆరోజు పాఠశాలకు సెలవు దినం కాబట్టి



ముందుగానే 13 న అంబేద్కర్ జయంతి జరుపుకోవడానికి ప్రధాన కారణం విద్యార్థులకు అంబేద్కర్ జీవితచరిత్ర విషయాలు తెలియచేయుట చాలా అవసరం ఆయన దళితుల కుటుంబంలో పుట్టి ఎలాంటి అవమానాలు ఎదుర్కొన్నారో, చదువు కోసం ఎంత కష్టపడ్డారో, చదువుకొని ఎంత ఎదిగారో, రాజకీయలోకి ఎందుకు చేరారో రాజ్యాంగం ఎందుకు రాసారో రాజ్యాంగం ఇప్పుడు ఎలా అమలు జరుగుతుందో తను కుటుంబం కన్నా ప్రజలకోసం, దేశంకోసం భవిష్యత్ ఎలా ఉండాలో కృషి చేసిన త్యాగాలు మరియు చదువే బలమైన ఆయుధం అని ఆయన ఆశయాలు భావితరం సాధించాలని కొనియాడుతా విద్యార్థులకు తెలియచేయాలనీ అలోచించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు ఆరవ తరగతి విద్యార్థులు బాలాజీ, వికాస్ అంబేద్కర్ వలె వేషధారణ వేసి అందరిని అలరించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మోదీ ప్రభుత్వ పథకాలే పేదల అభివృద్ధికి దిక్సూచి





- మంత్రి సత్య కుమార్ యాదవ్
- బీజేపీ కేడర్ అంటే సేవ, నిబద్ధతకు ప్రతీక --
- మంత్రి సత్య కుమార్ యాదవ్

**అంకుశం న్యూస్ ధర్మవరంతాడిమర్రి, ఏప్రిల్ 13:** తాడిమర్రి మండలం, పత్రపల్లి గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తాడిమర్రి బీజేపీ మండల అధ్యక్షులు దేవర రాము అధ్యక్షతన నిర్వహించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ 2026, కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతపరంగా బలంగా ఉండడం పార్టీ ఎదుగుదలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుబంధం పెంచుకొని గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్య పనిచేసే కేడర్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీ ప్రజల విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు. రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశవ్యాప్తంగా బలమైన శక్తిగా ఎదగడం పార్టీ సిద్ధాంతాల బలానికి నిదర్శనమని తెలిపారు. గతంలో బాంబు దాడులు జరిగే పరిస్థితులు ఉండగా, ఇప్పుడు దేశం సురక్షితంగా మారి ప్రజలు స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్లి వచ్చే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాబట్టి భారతీయ జనతా పార్టీ ఒక సాధారణ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, జాతీయత, సేవా భావంతో ముందుకు సాగుతున్న జాతీయ ఉద్యమమని తెలిపారు. పార్టీ కార్యకర్తలు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం (ఇంటెగ్రల్ హ్యూమానిజం) సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేయడం బీజేపీ లక్ష్యమని వివరించారు.

# జలధారకు 10రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయండి




- రామగిరిలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జలధారపై సమీక్ష సమావేశం
- చెరువులు, రైతులు, తాగునీటి అవసరాలే ప్రాధాన్యమన్న ఎమ్మెల్యే సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 13:** జలధార పథకం కింద ఎలాంటి పనులు చేపట్టాలన్న అంశంపై పది రోజుల్లోపు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ అతిథి గృహంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జలధార పథకం కింద పనుల ఎంపిక, నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలధార కార్యక్రమంలో ఎలాంటి పనులు చేయాలన్న అంశాల గురించి చర్చించారు. ఇందులో ముఖ్యంగా చెరువుల మరమ్మతులు, చెరువుల పటిష్టతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే రైతుల అవసరాలు, తాగునీటి సమస్య తీర్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు, జలధార ఇన్చార్జి, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో కలిసి పనులను గుర్తిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. గ్రామంలో చేపట్టే ప్రతి పని రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. అందుకే సాగునీటి సంఘాలు, రైతులు, గ్రామ ప్రజల సహకారంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. మొత్తం పది రోజుల్లో ఈ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆ తర్వాత పనులు ప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని దీని ఫలితాలు వచ్చే వర్షాకాలంలో మనకి కనిపించాలన్నారు. ఎక్కడ కూడా మనం చేపట్టే పని వృథాగా ఉండకూడదని... ఖచ్చితమైన ప్రణాళికతో దాని ఫలితాలు ఇచ్చే విధంగా ఉండాలని సూచించారు.....

# నేరాల నియంత్రణే ధ్యేయం.. సామాన్యుడికి అండగా ఉంటాం

- అనంతపురం రూరల్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన టి. శ్రీనివాసులు



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఏప్రిల్ 13:** నేరాల నియంత్రణే ధ్యేయంగా పనిచేస్తామని, సామాన్యుడికి అండగా ఉంటామని అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన రాప్తాడులోని రూరల్ డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఒంగోలులో డీఎస్పీగా పనిచేసి, అక్కడ సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయన, బదిలీపై ఇక్కడికి వచ్చారు.

**అందుబాటులో పోలీస్ యంత్రాంగం**

బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థ అంటే భయం కాదు, భరోసా ఇచ్చేలా ఉండాలని పేర్కొన్నారు. చట్టం, న్యాయం సామాన్య ప్రజలకు గడప వద్దకే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, అణగారిన వర్గాల సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

**నేరస్థులపై కఠిన నిఘా**

రూరల్ డీఎస్పీ కార్యాలయ పరిధిలోకి వచ్చే రాప్తాడు, అనంతపురం రూరల్, ఇటుకలపల్లి, ఆత్మకూరు, బుక్కరాయ సముద్రం, నార్పల, శింగనమల, పుట్లూరు, యల్లనూరు, గార్లదిన్నె మండలాల్లో నేరాల నివారణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిశిత దృష్టి సారించడంతో పాటు, రాత్రిపూట గస్తీని ముమ్మరం చేస్తామని వెల్లడించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను ప్రోత్సహిస్తూనే, చట్టాన్ని అతిక్రమించే వారి పట్ల ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

**శుభాకాంక్షల వెల్లువ**

కొత్తగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును సబ్ డివిజన్ పరిధిలోని పలువురు సీఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన ఎంతో అవసరం.. సబ్ రిజిస్టర్ తాయన్న.



**అంకుశం న్యూస్ ధర్మవరశీ ఏప్రిల్ 13:** సమాచార హక్కు చట్టంపై అవగాహన ఎంతో అవసరమని ధర్మవరం సబ్ రిజిస్టర్ అధికారి తాయన్న తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును, స్లాట్ బుకింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ స్లాట్ బుకింగ్ పై అవగాహన చేసుకుని మంచి ఫలితాలను అందించాలని తెలిపారు. డిజిటల్ క్యూ మేనేజ్మెంట్ సిస్టం స్లాట్ బుకింగ్ మార్చి మూడవ తేదీ 2025న ప్రారంభించడం జరిగిందని వారు గుర్తు చేశారు. స్లాట్ బుకింగ్ ఎలా చేయాలి? అన్ని విషయాలు కూడా వారు వివరించారు. ప్రజలకు లాభాలు చేకూర్చే విధంగా మన విధులు ఉండాలని, దీని ద్వారా వెయిటింగ్ సమయం తగ్గుతుందని, సౌకర్యవంతమైన ప్రణాళిక కూడా వస్తుందని, పారదర్శకతో కూడిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయపాలనతో క్రమబద్ధమైనదిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణ వేళ హర్మూజ్ దాటిన తొలి భారతీయ నౌక

జగ్ విక్రమ్ అనే భారత నౌక 20,400 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో ఏప్రిల్ 14కల్లా గుజరాత్‌లోని కాండ్లాకు చేరుకుంటుందని పోర్టులు, నౌకాయానం, జలమార్గాల శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ వెల్లడించారు. 24 మంది సిబ్బందితో కూడిన జగ్ విక్రమ్ నౌక ఏప్రిల్ 11నే హర్మూజ్ జలసంధిని దాటిందని ఆయన తెలిపారు. అమెరికా – ఇరాన్ మధ్య 14 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత హర్మూజ్ మీదుగా వస్తున్న తొలి భారత నౌక ఇదేనన్నారు. గత 24 గంటల వ్యవధిలో గల్ఫ్ సముద్ర జలాల్లో భారత జెండా కలిగిన నౌకలు, భారతీయ నావికులపై ఒక్క దాడి కూడా జరగలేదని ముకేశ్ మంగళ్ చెప్పారు. సోమవారం వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 2,177 మంది భారతీయ నావికుల సురక్షిత ప్రయాణానికి తమ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. గల్ఫ్‌లో గత 24 గంటల్లోనే 93 మంది భారతీయ నావికుల కోసం సురక్షిత ప్రయాణ ఏర్పాట్లు చేశామని ముకేశ్ పేర్కొన్నారు.

**ప్రస్తుతానికి గల్ఫ్‌లో 15 భారత నౌకలు**

"నావికుల సంక్షేమానికి మేం కట్టుబడి ఉన్నాం. ఇందుకోసం నిరంతరాయంగా సముద్రజలాల్లో ఆపరేషన్లు నిర్వహిస్తున్నాం. భారత విదేశాంగ శాఖ, గల్ఫ్ పరిధిలోని భారతీయ మిషన్లు, సముద్ర జల రవాణాతో ముడిపడిన విభాగాలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నాం.

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, ఏప్రిల్ 13:** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారధి,ఎస్డిసి శ్రీకర్,ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 131 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## ఆశా భోంస్లే కన్నుమూత సంగీత ప్రపంచానికి తీరని లోటులి

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 13:** ఏడు దశాబ్దాల పాటు తన అజరామరమైన గాత్ర మాధుర్యంతో భారతీయ సంగీత ప్రియులను ఓలలాడించిన మహోన్నత గాయని ఆశా భోంస్లే మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు అని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఆశా భోంస్లే మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తెలుపుతూ ఎంపీ కేశినేని చిన్ని ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందీతో పాటు అనేక భారతీయ భాషల్లో ఆశా భోంస్లే ఆలపించిన పాటలు మధురాతి మధురం అన్నారు. దేశంలో మరే ఇతర గాయని ఇన్ని భాషల్లో పాడలేదని కొనియాడారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా పద్మ విభూషణ్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలు ఆమెను వరించాయని పేర్కొన్నారు. ఆమె ఇక లేదంటే.... సంగీత ప్రియులు జీర్ణించుకోలేకపోతున్నారని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడుని పరామర్శించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

- త్వరగా సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్ష



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 13:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కలిసి పరామర్శించారు. ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న యనమల రామకృష్ణుడు ని ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి సుభాష్ తో పాటు కాకినాడ ఎంపీ సానా సతీష్ కూడా ఈ పరామర్శలో పాల్గొన్నారు. ఇరువురు కలిసి యనమల రామకృష్ణుడుకి ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. యనమల రామకృష్ణుడు గారు త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఇరువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నేతల మధ్య స్వల్ప చర్చ జరిగింది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమం పార్టీ నాయకుల మధ్య ఉన్న ఐక్యత, పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

## లగేజీ కౌంటర్ లో భక్తుల నుండి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి విధుల నుండి తొలగింపు

**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 13:** తిరుమలలోని లగేజీ సెంటర్ లో నరసింహారెడ్డి అనే వ్యక్తి భక్తుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుండి తొలగించడం జరిగింది. టీటీడీ లగేజీ డిపాజిట్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. భక్తులెవ్వరూ తమ లగేజీ కోసం డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని టీటీడీ తెలియజేస్తోంది. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే విజిలెన్స్ కంట్రోల్ నెంబర్ : 9866898630 కు ఫిర్యాదు చేయాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

## తిరుమలలోఖాళీ గోనె సంచుల సేకరణకు ఈ-టెండర్ల ఆహ్వానం

**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 13:** టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం మరియు ఇతర అనుబంధ ఆలయాలలో 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31వ తేదీ వరకు వినియోగించిన ఖాళీ గోనె సంచుల సేకరణకు ఆసక్తి గల వ్యక్తులు మరియు సంస్థల నుండి ఈ-టెండర్లు ఆహ్వానిస్తుంది. టెండర్‌లో పాల్గొనదలచిన వారు ఈ-కొనుగోలు పోర్టల్ ద్వారా రూ.75,000/- (జబీన) చెల్లించి తమ దరఖాస్తులను ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 5 గం.లలోపు సమర్పించాలి. పూర్తి వివరాలకు www.tirumala.org మరియు www.konugolu.ap.gov.inవెబ్‌సైట్‌లలో గానీ, కార్యాలయ సమయాల్లో తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్(వేలం) ఫోన్ నెంబర్ 0877-2264429 లో గానీ సంప్రదించగలరు.